# తెలంగాణ
# వాణిజ్య మరియు పారిశ్రామిక మండలి

భారత ప్రభుత్వ కంపెనీల చట్టం 1956 ప్రకారం నమోదు చేయబడిన సంస్థ

# TECCI

...At a Glance

C5, Lake House,, Kavuri Hills,
Hitec City Road, Madhapur, Hyderabad 500 033.
Telephones:+ 91 40 64552323, Fax: + 91 40 23543849
E-Mail : info@tecci.org , tecci.2010@gmail.com
Web : www.tecci.org

## పరిచయం :

తెలంగాణ వాణిజ్య, పారిశ్రామిక మండలి భారత ప్రభుత్వ కంపెనీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ద్వారా సెక్షన్ 25(1) మరియు క్లాజ్ (a) నందు పొందుపర్చిన విధివిధానాల ఆధారంగా నమోదు చేయబడి, చట్టబద్దత పొందిన సంస్థ.

ఈ సంస్థ ఆవిర్భావానికి ముందు తెలంగాణ ప్రాంతంలోని వ్యాపార మరియు పారిశ్రామిక వర్గాలతో వివిధ దశలలో చర్చలు, సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ చర్చల్లో తెలంగాణప్రాంతంలో సుప్రసిద్ధులైన వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు, ఆచార్యులు మరియు విద్యావేత్తలు పాల్గొన్నారు. అందరి సూచనలను, ప్రతిపాదనలను పరిగణలోనికి తీసుకొని ఈ సంస్థను సమిష్టిగా రూపకల్పన చేయటం జరిగింది. వీరిలో కొంతమంది విధ్యావంతులు, ఆచార్యులు సంస్థయొక్క నిర్ణయాలలో భాగస్వాములుగా ఉన్నారు.

నిజాం పాలనలో, హైదరాబాద్ రాష్ట్రంలో తదుపరి 1956లో ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వ్యాపార, వాణిజ్య మరియు పారిశ్రామిక అభివృద్ధిని సమీక్షించిన తరువాత ఈ రంగాలలో సమగ్రాభివృద్ధిని లక్ష్యఆధారిత, పారదర్శకతతో కూడిన అంకిత భావంగల సంస్థ అవసరమని నిర్ణయించటం జరిగింది.

ఈ సంస్థ కార్పొరేట్‌రంగం యొక్క సామాజిక బాధ్యత పట్ల జాగ్రత్త వహిస్తు నిశితదృష్టిని సారిస్తుంది. ప్రస్తుత పరిస్థితులలో వాతావరణ మార్పు భౌగోళిక ముప్పుగా మారుతున్న క్రమంలో ఈ సమస్య పట్ల టెక్కి ప్రత్యేక దృష్టిని నిలపనుంది. పై విషయాలను నేరవేర్చుటలో టెక్కి ప్రధాన భూమికను నిర్వహిస్తుంది.

టెక్కి పారిశ్రామిక, వాణిజ్య మరియు వ్యాపార రంగంలో శిఖరాగ్ర సంస్థలైన, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కి), అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (అసోఛామ్), కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ), ఇండియన్ నేషనల్ కమిటీ ఆఫ్ ఇంటర్నేషనల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐఎన్‌సిఐసిసి) మరియు ఆల్‌ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ ఎంప్లాయిస్ (ఏఐఓఈ) వంటి సంస్థలతోపాటు ప్రపంచంలోనే పేరుపొందిన వివిధ వాణిజ్య మరియు పారిశ్రామిక సంస్థలతో సత్‌సంబంధాలను కుదుర్చుకుంటుంది.

## ఉద్దేశ్యాలు/దృక్పథాలు

1). గత 54 సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంతంలోని వాణిజ్య, వ్యాపార మరియు పారిశ్రామిక రంగాలలో వెనుకబాటుతనానికి గల కారణాలను అన్వేషించుట.

2). ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారవేత్తలకు తెలంగాణ ప్రాంతంలో గల వ్యాపార అవకాశాలను తెలియచేయటం, వారి వ్యాపార అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను కూలంకుషంగా వివరించుట.

3). వాణిజ్య మరియు పారిశ్రామిక రంగాలలో ఎవ్వరికీ తీసిపోని విధంగా అగ్రగామిగా నిలపడానికై కావాల్సిన సమాచారాన్ని అందజేయటం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను సమీకరించి వారిని ఉత్సాహపరచడం.

4). వాణిజ్య వ్యాపార మరియు పారిశ్రామిక రంగాలలో నూతన వాతావరణాన్ని సృష్టించటం. తద్వారా వ్యాపార, వాణిజ్య వర్గాలలో నూతన ఉత్సాహాన్ని నింపటం.

5). వాణిజ్య, వ్యాపార మరియు పారిశ్రామిక రంగాలలో తెలంగాణ ప్రాంతాన్ని దేశంలోనే ఒక ఉన్నతమైన, స్వయం సమృద్ధిగల ప్రాంతంగా తీర్చిదిద్దుట.

6). సంఘ సభ్యులకు అవసరమైన సమాచారాన్ని సేకరించి, సభ్యులు ఎదుర్కొనే వివిధ సమస్యల పరిష్కారానికి కృషిచేయటం ఇందుకు అవసరమైన మరియు సమగ్రమైన చర్చలను నిర్వహించటం.

7). సభ్యుల తరపున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు అధికారిక సంస్థలు, ఏజన్సీలతో సంధాన కర్తగా వ్యవహరించుట.

8). వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక రంగాలకు సంబంధించిన వివిధ అంశాలను, గణాంకాలను సేకరించి, ప్రస్తుత అవసరాలు, పరిస్థితులకు అనుగుణంగా క్రోడీకరించటం.

9). వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో వస్తున్న నూతన పోకడలను తెలుసుకొనుటకు, మెళుకువలను నేర్చుకోవటానికి అవసరమైన జాతీయ, అంతర్జాతీయస్థాయి సమావేశాలు, ప్రత్యేక తరగతులు, ప్రదర్శనలను నిర్వహించటం.

## ప్రతిపాదిత సంఘాలు

దిగువ పేర్కొనబడిన వివిధ కమిటీలను సరైన సమయంలో అనుభవజ్ఞులైన ప్రముఖుల సారథ్యంలో ఏర్పాటు చేయుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.

1). సభ్యత్వ నమోదు
2). పారిశ్రామిక అభివృద్ధి
3). వ్యాపారం మరియు వాణిజ్యం
4). విద్యుత్ ఉత్పత్తి మరియు సరఫరా
5). వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమలు మరియు పాడి పరిశ్రమ
6). సమాచార సాంకేతిక రంగం మరియు జీవ సాంకేతిక విజ్ఞానం
7). ఔషధ పరిశ్రమల
8). ఆర్థిక, బ్యాంకింగ్ మరియు భీమా రంగం
9). మౌళిక వసతుల కల్పన (రోడ్లు, రైల్వే మరియు విమానయానం)
10.) కాలుష్య నియంత్రణ మరియు పర్యావరణం
11). పర్యాటక రంగం
12). తంతి మరియు తపాలా రంగం
13). పౌరసరఫరాలు
14). విదేశీ వ్యాపారం
15). సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్
16). ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులు
17). ప్రజాసంబంధాలు మరియు సంధాన వ్యవహారాలు
18). వినియోగదారుల సంబంధాలు మరియు నాణ్యతా నియంత్రణ
19). కంపెనీ వ్యవహారాలు మరియు మధ్యవర్తిత్వం
20). గ్రామీణ మరియు పట్టణాభివృద్ధి
21). కంపెనీ వ్యవహారాలు
22). కొనుగోలు
23). వాతావరణ మార్పు మరియు పర్యావరణ అనుకూల కర్మాగారాలు, కార్యక్రమాలు
24). పారిశ్రామిక సంబంధాలు మరియు మానవ వనరుల అభివృద్ధి
25). ప్రత్యేక పారిశ్రామిక మండళ్ళు మరియు రియల్ ఎస్టేట్
26). పరిశోధన మరియు అభివృద్ధి
27). ముద్రణ మరియు ప్రచురణ రంగం

## సభ్యత్వ రకాలు, వాటి వివరాలు

| వర్గం | రకం | సభ్యత్వనమోదు రుసుం | వార్షికసభ్యత్వ రుసుం |
|---|---|---|---|
| A | అసోసియేట్ | 5,000 | 10,000 |
| B | సంస్థ (కంపెనీ) | 2,500 | 5,000 |
| C | అనుబంధ | 1,250 | 2,500 |
| D | చిన్నతరహా పరిశ్రమ | 1,250 | 2,500 |
| E | వ్యక్తిగత సభ్యత్వం / యాజమాన్య /చిన్న సంస్థ | 1,000 | 2,000 |

ఏదైనా సంస్థ చిన్నతరహా పరిశ్రమ కింద నమోదు చేయబడి, పరిశ్రమలశాఖ నుండి గుర్తింపు ధృవీకరణపత్రం పొంది ఉన్నట్లు అయితే అట్టి సంస్థ చిన్నతరహా పరిశ్రమల కింద సభ్యత్వానికి అర్హత పొందుతుంది.

**1). అసోసియేట్ సభ్యత్వం :**

ఏదైనా సంస్థ, వ్యక్తులు, భాగస్వామ్య సంస్థలు, కంపెనీ, కార్పొరేషన్, చిన్నతరహా పరిశ్రమ, సంఘం, వ్యాపార నిర్వహణ లేదా వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక, భూతవ్వకాలు (మైనింగ్), రవాణా లేదా ఇతర వ్యాపారాల పట్ల ఆసక్తి కలిగినవారు అర్హులు. వీరు టెక్కి సంస్థ ఎన్నికల్లో అసోసియేట్ సభ్యుడిగా పాల్గొనవచ్చు. సదరు సభ్యుడు 9వ ప్రకరణకు అనుగుణంగా వార్షిక సభ్యత్వ రుసుంను చెల్లించి సభ్యత్వం పొందుటకు అర్హులు.

**2). కంపెనీ :**

ఏదైనా ఒక కంపెనీ లేదా కార్పొరేషన్, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక, భూతవ్వకాలు, రవాణా లేదా ఇతర వ్యాపారాలు నిర్వహించువారు అర్హులు. వీరు టెక్కిలో కంపెనీ సభ్యుడిగా ఎన్నికల్లో పాల్గొనుటకు అర్హులు

**3). అనుబంధ సభ్యుడు :**

వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక ఆర్థిక రంగాల అభివృద్ధి మరియు ప్రయోజనాల పరిరక్షణ కొరకు స్థాపించబడిన సంఘాలు. వీరు టెక్కిలో అనుబంధ సభ్యులుగా ఎన్నికలలో పాల్గొనుటకు అర్హులు వీరు వారి సంబంధిత సంఘం నియమావళి, సభ్యులపట్టిక మరియు కార్యనిర్వాహక వర్గం యొక్క వివరాలు ఎప్పటికప్పుడు అందజేసినవారు మాత్రమే టెక్కి ఎన్నికలలో పాల్గొనుటకు అర్హులు.

**4). చిన్నతరహా పరిశ్రమలు :**

ఏదైనా కంపెనీ కానీ, కార్పొరేషన్ కానీ, సంస్థకాని, చిన్నతరహా పరిశ్రమగా వర్గీకరింపబడి మరియు సంబంధిత ప్రభుత్వ పారిశ్రామికశాఖచే గుర్తింపు పత్రం కలిగి ఉండి పారిశ్రామికాభివృద్ధి మరియు నియంత్రణచట్ట పరిధిలో ఎప్పటికప్పుడు వర్గీకరించబడిన జాబితాలో ఉండాలి.

**5). చిన్న వ్యాపార సంస్థలు / వ్యక్తులు :**

వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక, భూతవ్వకాలు, రవాణా లేదా ఇతర వ్యాపార సంబంధిత సంస్థ లేదా భాగస్వామ్య సంస్థలు వీరు టెక్కి ఎన్నికల్లో సంస్థ సభ్యుడిగా పాల్గొనుటకు అర్హులు. అదేవిధంగా ఎవరైనా వ్యక్తులు పైన తెలిపిన వ్యాపార సంబంధిత నిర్వహకులై ఉండి వేరే ఏ ఇతర సంస్థలు, భాగస్వాములు లేదా కంపెనీలతో కార్పొరేషన్‌లో నిర్వాహక భాగస్వామి లేదా నిర్వాహక ప్రతినిధి లేదా నిర్వాహణ అధికారిగా ఉండనివారు టెక్కి వ్యక్తిగత సభ్యుడిగా అర్హులు.

**జీవితకాలం సభ్యత్వం రుసుం :**

వ్యక్తులు, సంస్థలు, కంపెనీలు, ఇతర సంఘాలు ఎవరైతే సాధారణ సభ్యత్వానికి అర్హులో వారు జీవిత సభ్యులుగా కార్యనిర్వాహక కమిటి అంగీకారంతో చేరవచ్చును. సాధారణ సభ్యులకు లభించు అన్ని అవకాశాలు, సౌకర్యాలు వారికి జీవితకాలమంత అందుబాటులో ఉండగలవు. నమోదు రుసుం మరియు జీవితకాల సభ్యులు ఏ కేటగిరీ (రకం) కిందికి వస్తారో ఆ వర్గం యొక్క వార్షిక రుసుంకు 10 రెట్లు రుసుం చెల్లించవలసి ఉంటుంది.

**పూర్తి సమాచారం కొరకు వెబ్‌సైట్ లో చూడండి www.tecci.org**


| | | |
|---|---|---|
| ఎం. వెంకటేశ్వర్లు | వై. జైహింద్‌రెడ్డి | డి. అశోక్ కుమార్ |
| అధ్యక్షులు | ఉపాధ్యక్షులు | కార్యదర్శి |
| e-mail : president@tecci.org | e-mail : vicepresident@tecci.org | e-mail : secretary@tecci.org |


(No. P2 (T) August 2011/2000 copies)